క్లుప్తంగా

ఉద్యోగావకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలి



విద్యార్థినులకు ప్రశంసా పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం రూరల్: ఇంజినీరింగ్ విద్యార్థులు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆకాంక్షించారు. నరసాపురం మండలంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఐయామ్‌థింక్ ఆధ్వర్యంలో నిర్వహించిన లోకల్ బడ్డీ అనే హైపర్ లోకల్ సర్వీస్ స్టార్టప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కళాశాల పూర్వవిద్యార్థిని జ్యోత్స్న ఐయామ్‌థింక్ అనే సంస్థను స్థాపించి ఇన్నోవేటర్‌లకు అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ రోజు ప్రారంభమైన లోకల్ బడ్డీ ఐడియాలజీ ఎంతో మందికి ఉపయోగకరమని చెప్పారు. హైదరాబాద్ కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లను ఆయన అందించారు. స్వర్ణాంధ్ర కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, హుస్సేన్, బొమ్మిడి సునీల్, కళాశాల పాలకవర్గ సభ్యుడు అడ్డాల శ్రీహరి, ట్రెజరర్ కేవీ స్వామి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గోపీచంద్, యర్రంశెట్టి జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల విరాళం



హెచ్‌ఎంకు నగదు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

మొగల్తూరు: స్థానిక పెన్మెత్స రంగరాజు ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. కొద్దిపాటి వర్షానికే మునిగిపోతున్న పాఠశాల ఆవరణను ఇసుకతో పూడ్చాలని పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు నిర్ణయించారు. మొగల్తూరు పంచాయతీ పాలవకర్గ సభ్యులు 200 ట్రక్కులు ఇసుకను హైస్కూల్ గ్రౌండ్‌లో వేయించారు. మరో 600 ట్రక్కుల ఇసుక అవసరమవడంతో 10వ తరగతి 1988–89 బ్యాచ్ విద్యార్థులు గుబ్బల చంద్ర మౌళీశ్వరి, రాయుడు చంద్ర శేఖర్, అనంతపల్లి కృష్ణలు రూ.10 వేలు చొప్పున, అనంతపల్లి కిరణ్, రాజా పండు, కుక్కల శివ శంకర ప్రసాద్‌లు రూ.5 వేలు చొప్పున ప్రధానోపాధ్యాయుడు రవి శంకర్‌కు సోమవారం అందించారు. అనంతపల్లి కృష్ణ, గుండు రామకుమార్, వేంద్ర నాగరాజు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడిగా గోపి



కవురు గోపిని అభినందిస్తున్న సర్పంచ్‌లు

యలమంచిలి: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ యలమంచిలి లంక సర్పంచ్ వల్లభు సాయి వెంకట నరసింహరావు మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం యలమంచిలిలో సమావేశమైన సర్పంచ్‌లు పెనుమర్రు సర్పంచ్ కవురు గోపిని మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. గోపికి శాలువా కప్పి అభినందించారు.

సొసైటీ మాజీ అధ్యక్షుడు రామకృష్ణంరాజు మృతి

పోడూరు: కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జిన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు పెన్మెత్స రామకృష్ణంరాజు (75) సోమవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి జిన్నూరు శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. రామకృష్ణంరాజుకు భార్య విజయలక్ష్మి, వివాహితురాలైన ఒక కుమార్తె ఉన్నారు. గతంలో ఆయన పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోశాధికారిగా, పాలకొల్లు టౌన్‌హాల్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఎల్‌ఐసీ చైర్మన్ క్లబ్ మెంబర్‌గా కొనసాగుతున్నారు. జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, సర్పంచ్ జమ్ము బేబీ మహలక్ష్మి తదితరులు రామకృష్ణంరాజు మృతదేహం వద్ద నివాళులర్పించారు.

రంగస్థల, బుల్లితెర నటుడు బాజీ మృతి



షేక్ బాజీ

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణానికి చెందిన రంగస్థల, సినీ, బుల్లితెర నటుడు షేక్ బాజీ (86) సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రేడియోలో ప్రసారమయ్యే కదంబ కార్యక్రమంలో సీటీఓ ఉద్యోగులతోనూ, దూరదర్శన్, టీవీ సీరియల్‌లో పలు పాత్రలు పోషించారు. సినిమాల్లోనూ ఆయన డైలాగ్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు పొందారు. పాలకొల్లు కళా పరిషత్, ఘంటసాల కళా పరిషత్‌లలో ఆయన పలు పదవులు నిర్వహించారు. పేద కళాకారులను ఆర్థికంగా ఆదుకున్నారు. బాజీ మృతి పట్ల మసీదు పెద్దలు, పట్టణ నటీనట సంక్షేమ సమాఖ్య, పాలకొల్లు కళాపరిషత్ కళాకారులు సంతాపం వ్యక్తం చేశారు.

వైఎస్సార్ ఆశయాలను సాధిద్దాం

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీరంగనాథరాజు
- వాడవాడల వైఎస్ జయంతి కార్యక్రమాలు



పోడూరు : తూర్పుపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, పార్టీ శ్రేణులు



పోడూరు : కవిటంలో బాలింతలకు చీరలు పంపిణీ వైసీపీ నాయకులు

పోడూరు: వైఎస్సార్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పిలుపునిచ్చారు. తూర్పుపాలెంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి శ్రీరంగనాథరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో వైఎస్సార్ అడుగుజాడల్లోనే ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన అందించారని వివరించారు. ఎన్నికల్లో పార్టీ ఓటమిపట్ల కార్యకర్తలెవరూ నిరుత్సాహపడవద్దని, నియోజకవర్గంలో ప్రతికార్యకర్తకు, వారి కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోడూరు, పెనుమంట్ర ఎంపీపీలు సబ్బితి సుమంగళి సాగర్, కర్రి వెంకటనారాయణరెడ్డి (వాసు), జెడ్పీటీసీలు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణి, మండల కన్వీనర్లు పిల్లి నాగన్న, గూడూరి దేవేంద్రుడు, జక్కంశెట్టి చంటి, బాపిరెడ్డి, ఆచంట, పోడూరు మండలాల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షులు సుంకర సీతారాం, గుబ్బల ఉషారాణి బ్రహ్మం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

●వైఎస్సార్ జయంతి సందర్భంగా కవిటంలో వైఎస్సార్ సీపీ నాయకులు గ్రామంలోని 30 మంది బాలింతలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, గ్రామసర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ, ఉపసర్పంచ్ పోతంశెట్టి సూర్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ కుక్కల సూరిబాబు, గ్రామకమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కరరావు, మండ కాశీవిశ్వనాథరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ పడాల వెంకట సత్యనారాయణ రెడ్డి, సత్తి మురళీకృష్ణారెడ్డి, తరపట్ల మోహనరావు, బుడితి భీమారావు తదితరులు పాల్గొన్నారు.

●పోడూరులో వైఎస్ విగ్రహానికి గ్రామసర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు, గంటా గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

●మినిమించిలిపాడులో సర్పంచ్ రామన వీర్రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

●గుమ్మలూరు శివారు చినపేటలో సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్, మండల కన్వీనర్ పిల్లి నాగన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. నాయకులు బొక్కా వెంకటకృష్ణ, కుడిపూడి సాయి, బొక్కా చిట్టిబాబు తదివతరుల పాల్గొన్నారు.

●జిన్నూరులో సర్పంచ్ జమ్ము బేబీ మహలక్ష్మి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు భూపతిరాజు సూర్పరాజు, మీసాల దానవెంకట నర్సింహులు, జక్కంశెట్టి అప్పాజీ, చినబాబు, చింతపల్లి రాధాకృష్ణ, జుత్తుగ శ్రీను, పంపన చాణక్యశెట్టి, కడలి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

●జగన్నాథపురంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ గుడాల శిరీష చంటి, ఎంపీటీసీ దిద్దే అఖిల శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోసుపాముల శ్రీను, రాపాక శ్రీను, తొత్తరమూడి వరప్రసాద్, జుత్తుగ నాని, పత్తుల బోస్, నేదూరి జీవా, సనమండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

●తూర్పుపాలెం, శివారు ప్రాంతం ఆనందరావుపేట గ్రామాల్లో సర్పంచ్ గుబ్బల ఉషారాణి బ్రహ్మం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు గొట్టుముక్కల ఏసురత్నం వైఎస్సార్ ఫ్లెక్సీలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కడలి వెంకట నాగదుర్గ, ఇర్రింకి శ్రీనివాస్, కడలి శ్రీను, మేడిచర్ల పండు, గొట్టుముక్కల సునీల్ వర్మ, మూడే మోహనరావు, నేలపాటి యాకోబు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా వైఎస్‌కు ఘన నివాళి



పెనుమంట్ర : ఎస్ ఇల్లిందలపర్రులో వైఎస్ విగ్రహం వద్ద నివాళి



పెనుమంట్ర : మార్టేరులో వైఎస్ విగ్రహం నివాళులర్పిస్తున్న నాయకులు

పెనుమంట్ర: మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎస్ ఇల్లిందలపర్రులో ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, మార్టేరులో జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, ఓడూరులో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు బొర్రా రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ దుర్గా ప్రసాద్, మామునూరులో పార్టీ మండల అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకులు కట్‌చేసి స్వీట్లు పంచారు. మల్లిపూడిలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఎస్ ఇల్లిందలపర్రు గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరి భాస్కరరెడ్డి, సర్పంచ్ వనుం సూర్యనారాయణ, జుత్తిగ సర్పంచ్ తమనంపూడి శ్రీనివాసరెడ్డి, ఓడూరులో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు సిరివూరి వెంకట ప్రసాద్‌వర్మ, మార్టేరులో సర్పంచ్ మట్టాకుమారి రాము, మల్లిపూడిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి గోపాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో వైఎస్ స్థానం సుస్థిరం

ఘనంగా వైఎస్ జయంతి కార్యక్రమాలు



నరసాపురం : వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, పార్టీ నాయకులు



మొగల్తూరు : వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నరసాపురం: పేదల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎప్పటికీ పదిలంగా ఉంటారని మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. వైఎస్సార్ 75వ జయంతిని సోమవారం పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ ప్రతిమ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా స్టీమర్ రోడ్డు జంక్షన్, స్టేషన్‌పేట రోడ్డులో ఉన్న వైఎస్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు పేదలకు అండగా నిలిచాయని గుర్తుచేశారు. పాలన అంటే వైఎస్సార్‌కు ముందు వైఎస్సార్‌కు తరువాత అనే విధంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపారని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ శ్రేణులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

మొగల్తూరు: తీరప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మొగల్తూరులో సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, నాయకులు కర్రి ఏసుబాబు, కుక్కల కృష్ణమోహన్, రేవు రాంబాబు, తన్నీడి గిరి, బొడ్డుపల్లి సుబ్బారావు, కొండా ఆదాము, గణపతి, తదితరులు వైఎస్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ముత్యాలపల్లిలో రేవు రాంబాబు, కొల్లాటి నాగరాజు, బర్రి సామోరు, రామన్నపాలెంలో అనంత సుబ్రహ్మణ్యం, అయితం బాబులు, కొల్లాబత్తుల సత్యానందం, అడ్డాల సాంబమూర్తి, ఆకన దొరబాబు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కోమటితిప్పలో పైడి రత్నరాజు, కొల్లాటి రాంప్రసాద్, అల్లూరి రంగరాజు, కాళీపట్నంలో కవురు ఆదినారాయణ, కవురు సుబ్రహ్మణ్యం, దొంగ నాగముని, కవురు పెద్దిరాజు, జక్కంశెట్టి ఏడుకొండలు, తణుకుల వెంకన్న, పేరుపాలెం సౌత్‌లో తిరుమాని విజయలక్ష్మి, కర్రి ఏసుబాబు, ఓసూరి విజ్జిబాబు, పోతుల రమేష్, పేరుపాలెం నార్త్‌లో అందే బుజంగరావు, కటికల సూర్యారావు, ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం, నేదునూరి శ్రీనివాస్, పాలా లక్ష్మణరావు, కవురు సాయి, కేపీపాలెంలో కొల్లాబత్తుల రవికుమార్, సర్పంచ్ కడలి సోంబాబు, ఎంపీటీసీ డీఎస్‌వీ సత్యనారాయణ, అల్లం అంజిబాబు, అందే తాత, దొంగ శివన్నారాయణ వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శేరేపాలెంలో తణుకుల మునేశ్వరరావు, రంగిసెటి ఏసు, కొత్తపల్లి బాబి, తన్నీడి గిరి, వేగి బాబి, కొత్తపాలెంలో లోకం నాని, నిప్పులేటి బోస్, జన్నాథపురంలో సరిపల్లి జ్యోతి ప్రసాదరాజు, సుబ్బరాజు, తోటకూర శివాజీ రాజు, మంతెన పాండు, తోటకూర కృష్ణంరాజు తదితరులు నివాళులర్పించారు.

బీచ్‌లో వైఎస్ జయంతి వేడుకలు

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బీచ్‌లుగా పేరుపడ్డ కేపీ పాలెం, పేరుపాలెం బీచ్‌లోనూ వైఎస్ జయంతిని నిర్వహించారు. కేపీపాలెం బీచ్‌లోని 20 అడుగుల వైఎస్ కాంస్య విగ్రహం వద్ద సోమవారం సాయంత్రం తీరప్రాంత నాయకులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. సర్పంచ్ కడలి సోంబాబు, నాయకులు కొల్లాబత్తుల రవికుమార్ కటికల సూర్యారావు, అల్లం చిన్న, పోతుల రమేష్, డీవీవీ సత్యనారాయణ, కవురు సాయి, కొల్లాబత్తుల రాం పండు, కోడెల్లి వెంకట్రావు, కారుమించి కృపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

నరసాపురం రూరల్: వైఎస్సార్ జయంతి వేడుకలను నరసాపురం మండలంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మణేశ్వరం ప్రధాన కూడాలిలో, లిఖితపూడి, చిట్టవరం గ్రామాల్లోని వైఎస్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ దొంగ మురళీకృష్ణ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వైఎస్సార్ వారి గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారని గుర్తుచేశారు. వైఎస్ ఆశయ సాధన కోసం వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందని చెప్పారు. కార్యక్రమాల్లో కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరు : బీచ్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



నరసాపురం రూరల్: లిఖితపూడిలో నివాళులర్పిస్తున్న నాయకులు



లక్ష్మణేశ్వరం ప్రధాన కూడలిలో నివాళులర్పిస్తున్న దృశ్యం

నోటు పుస్తకాల పంపిణీ

యలమంచిలి: పాలకొల్లుకు చెందిన శ్రీ పానకాల రాయ రామమోహన్ క్లబ్ సేవా సంస్థ సభ్యులు, రాయపూడి భవానీ ప్రసాద్ ప్రోత్సాహంతో కంచుస్తంభంపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కాపా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులంతా దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దళితులపై దాడులను అరికట్టండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న దళిత నాయకులు

పాలకొల్లు సెంట్రల్: జిల్లాలో అనేక ప్రాంతాల్లో దళితుల శ్మశానవాటిక భూములను కబ్జాలు చేస్తూ.. తిరిగి దళితులపైనే దాడులు చేస్తోన్న భూస్వాములపై కఠిన చర్యలు తీసుకోవాలని పీవీ రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సీహెచ్ నాగరాణికి వినతిపత్రం అందజేసినట్టు చెప్పారు. గత నెల 23వ తేదీన భీమవరం మండలం వెంప గ్రామం పెదపేటలో దళితుల శ్మశాన వాటిక సుమారు 1.85 సెంట్లలో కలిదిండి సుబ్బరాజు దౌర్జన్యంగా తన పొలంలోకి రాత్రికి రాత్రే రోడ్డు వేసుకున్నట్టు తెలిపారు. దీనిపై ప్రశ్నించిన దళితులపై సుబ్బరాజు కిరాయి గూండాలతో దాడులు చేయించారని వివరించారు. ఈ దాడుల్లో ఒక మహిళ, ఆమె కుమారుడు (4) తీవ్ర గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. ఇటువంటి వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఒక్కటీ పెట్టారని తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులపై 307, పోక్సో యాక్ట్ కేసులు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నమండ బాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బండి శ్యామ్‌బాబు, మీసాల జయరాజు, కోరం ముసలయ్య, ఇంజేటి కుమారస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీతో ఆదుకున్న నేత వైఎస్సార్



పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..



యలమంచిలి : మేడపాడులో నాయకుల నివాళి



పాలకొల్లు అర్బన్: పూలపల్లిలో రగ్గులు, పండ్ల పంపిణీ

పాలకొల్లు అర్బన్: ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది మందికి గుండె శస్త్ర చికిత్సలు చేయించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు కార్యాలయంలో వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. యడ్లబజార్ సెంటర్, గాంధీబొమ్మల సెంటర్‌కు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు యడ్ల తాతాజీ, చేగొండి సూర్యప్రకాష్, సాలా నరసయ్య, సర్పంచ్‌లు మేడిది విజయజ్ఞానమణి, పాలంకి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత వైఎస్

జనం మెచ్చిన నేత దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు అన్నారు. పూలపల్లి వైఎస్సార్ జంక్షన్‌లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. పేదలకు రగ్గులు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గాంధీబొమ్మల సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, నాయకులు పెండ్ర వీరన్న, గుణ్ణం నాగబాబు, ముచ్చర్ల శ్రీరామ్, చిట్టూరి ఏడుకొండలు, మద్దా చంద్రకళ, వైస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, ఎం మైఖేల్‌రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

●పాలకొల్లు మండలం కొత్తపేట వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ కవురు భారతి, ఎంపీటీసీ పెదపాటి వెంకటరత్నం, మాజీ సర్పంచ్ దాసరి లాజర్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

యలమంచిలి మండలంలో..

యలమంచిలి: డాక్టర్ వైఎస్సార్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు మాట్లాడుతూ వైఎస్సార్ మరణించి 15 ఏళ్ల గడచినా ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉన్నారని కొనియాడారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్
90102 23729 (ఆచంట)
90102 01609 (నరసాపురం)
95055 07552 (పాలకొల్లు)

Office mail : tpgadvt@gmail.com